శ్యామలాంబ ఉత్సవ ఏర్పాట్లపై ఇన్చార్జి జేసీ టెలి కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-పార్వతీపురం: సాలూరు శ్యామలంబ జాతరలో శిథిలావస్థ భవనాలపై యాత్రికులు ఎక్కకుండా చూడాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అధికారులను ఆదేశించారు. శ్యామలాంబ ఉత్సవాల ఏర్పాట్లపై గురు వారం సంబంధిత అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఉత్సవం మే 18నుండి 20వరకు మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల తర్వాత ఈఉత్సవాన్ని జరుపుతున్నారని, ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. సిరిమాను ఉత్సవం లో శిథిలావస్థ భవనాలపైన ప్రజలు ఎక్కి అవకాశాలు ఉంటాయని అటువంటి భవనాలను గుర్తించి వాటి పైకి ఎక్కడాన్ని నిషేదించాలని ఆమె అన్నారు. మూడు రోజుల పాటు తాగునీరు, విద్యుత్ సరఫరా నిరంతరంగా జరుపుటకు, పూర్తి స్థాయి పారిశుధ్యం నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పరిస్థితిని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పండుగకు సుమారు 10 లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా ఉందని అన్నారు. సిరిమాను ఉత్సవానికి గుర్తించిన మార్గంలో ఎక్కడా గతుకులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సిరిమాను రథం చుట్టూ సరైన రక్షణకు సిబ్బంది ఉండాలని, మద్యం సేవించిన వారు దగ్గరకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రెండు ట్యాంకర్ల ద్వారా నిత్యం నీటి సరఫరా కు చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణా రావు ఆయన చెప్పారు. ఆర్ టి సి 10 రూట్లలో 148 బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్ టి సి అధికారులు తెలిపారు. పట్టణంలో గుర్తించిన 14 ప్రదేశాల్లో వైద్య శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేస్తోంది. అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి మూడు 108 వాహనాలను, 5 ఫీడర్ అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డి శివ కుమార్ తెలిపారు. మద్యం నియంత్రణకు 5 చెక్పోస్టులను ఏర్పాటు చేశామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. ఒక రిజర్వ్ పార్టీ మరో ఫ్లయింగ్ టీమ్ న ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు సంబంధిత విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు దాదాపు పూర్తి చేశామని విద్యుత్ శాఖ కార్యనిర్వాక ఇంజనీరు వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ డా పి ధర్మచంద్రారెడ్డి, డిఎస్పీ ఎం రాంబాబు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి కొండలరావు, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ కె శ్రీనుబాబు తదితర అధికారులు హాజరయ్యారు.

వెంకటాపురంలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయప్రతిష్ట



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయప్రతిష్ట మహోత్సవాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. పురోహితులు గన్నవరపు కామేశ్వ రరావు, గన్నవరపు శ్రీనివాస్, కప్పగంతుల ప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో ప్రతిష్ట పూజా కార్యక్రమాలు జరగగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ముఖ్యమంత్రిని పండగకు రమ్మని ఆహ్వానం పలికిన మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం: శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అందజేసారు. ఈనెల 11, 12, 13 తేదీలలో జరిగే జాతరకు రావాలని ఆహ్వానించినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

వ్యాపారాలతో పాటు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జీవన ఉపాధి కోసం యువత కేవలం వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, నూతనంగా ఆలోచించి పరిశ్రమలు కూడా స్థాపించాలని ఇందుకోసం తనవంతుగా సహకార అందిస్తానని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర భరోసా ఇచ్చారు. మండలంలోని వెంకంపేట గ్రామ శివారు నూతనంగా నిర్మించిన జెఎస్ ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ పార్వతీపురం ప్రాంతం వ్యాపార సామ్రాజ్యానికి పుట్టినిల్లు వంటిదని, అయితే వ్యాపారాలతో పాటు పరిశ్రమలు కూడా స్థాపించాలని, ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని, అలాగే అవసరమైన వారు ప్రభుత్వాన్ని సంప్రదిస్తే అనుమతులు కూడా త్వరగా మంజూరై ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారవుతారన్నారు. యువత ఆలోచిస్తే ఒక్క చిన్న మార్పు ఎంతోమందికి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారని స్ఫూర్తినింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణారావుతో పాటు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏజెన్సీ పిహెచ్సీలలో ఉప వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-కురుపాం: మండలంలో గల మొండెంఖల్, నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం ఆకస్మికంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మా వతి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ప్రసవాలు, ఎన్‌సిడి, సిడి సర్వేలు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసు కున్నారు, హాస్పిటల్‌కి వచ్చిన పేషంట్లతో నేరుగా మాట్లాడి వాళ్లకి అందు తున్న సేవలు గూర్చి అడిగి సమాధానం విని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలంబారిడి గ్రామంలో నిర్వహిస్తున్న స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ గ్రామాల్లో పూర్తిస్థాయిలో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. స్ప్రేయింగ్ జరగబోయే గ్రామాలను సబ్ యూనిట్ అధికారులు ముందస్తుగా తెలియజేసి కచ్చితంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటికి దోమలమందు పిచికారీ చేస్తున్న తీరును గమనించారు. స్ప్రేచేసిన ఇళ్లకు మార్కింగ్(ఎండార్స్మెంట్) పక్కాగా ఉండాల న్నారు. స్ప్రే చేస్తున్న సిబ్బంది మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. ఐఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రజ్ఞ, అమరసింహారెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు చేశాం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం రూరల్ : జిల్లాలో ఖాళీగా ఉన్న పశు వైద్యుల పోస్టుల భర్తీకు ఉన్నతాధికారులు ప్రతిపాదనలు చేశామని డిఎహెచ్ఓ ఎస్. మన్మధరావు తెలిపారు. ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. "మూగ జీవాల పాలిట వైద్యుల కొరత" శీర్షికన ఆదివారం విశాలాంధ్ర దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు మన్మధరావు స్పందిస్తూ, జిల్లాలో 7 పశు వైద్యశాలలు, 38 పశు వైద్య శస్త్ర చికిత్సాలయాలు, 35 గ్రామీణ పశు వైద్య కేంద్రాల ద్వారా పశు వైద్య సేవలు అందించడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఒక సహాయ సంచాలకులు పోస్ట్, 20 పశు వైద్య అధికారుల పోస్టలు , 15 పారా వెటరినరీ.సిబ్బంది పోస్టలు ఖాళీలు ఉన్నాయని తెలిపారు.ఎం ఆర్ నగరం, పెదబొండపల్లి, సర్సపురం పశు వైద్య కేంద్రాలలో శాశ్వత ప్రాతిపదికన పశు వైద్య అధికారులు విధులు నిర్వహిస్తూ అన్ని వేళల పాడి రైతులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. తాళ్ళబురిడి పశు వైద్య కేంద్రంకు ఎం ఆర్ నగరం పశు వైద్య అధికారి అదనపు బాధ్యతగా రోజు తప్పించి రోజు మరియు అత్యవసర సమయాలలో అన్ని వేళలందు విధులు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పశు వైద్యంకు డబ్బులు వసూలు చేస్తున్న విషయమై ఏ విధమైన ఫిర్యాదులు ఇప్పటి వరకూ అందలేదని ఆయన తెలిపారు.

ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని వైటిసి (యూత్ ట్రైనింగ్ సెంటర్) లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందగలిగితే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్క దిద్దుకోవచ్చని అన్నారు. ఆ దిశగా మీకు ఈ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. మీరంతా ఈ శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, నాయకులు నందివాడ కృష్ణ బాబు, వెంపటాపు భారతి, తాడంగి రామారావు, అద్దాకుల నరేష్, నిమ్మక సింహాచలం, అప్పలస్వామి, రాజేష్, చిన్న, సుబ్బలక్ష్మి, శిక్షణ కేంద్ర నిర్వాహకులు రాజేష్, వైటిసి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10న డయల్ యువర్ డియం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల పదవ తేదీన స్థానిక ఆర్టీసీ డిపోల ప్రయాణికుల సమస్యలపై డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ ఈ ఎస్ కె దుర్గ తెలిపారు.కావున పార్వతీపురం డిపో పరిధిలోని ప్రజా రవాణా సమస్యలపై 9959225621 నంబర్ కు ఫోన్ చేసి సలహాలు సూచనలు అందజేయాలన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించండి : ఎమ్మెల్యే



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు అంకితభావంతో పనిచేస్తూ వేతనదారులకు పనులు కల్పించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. జిల్లా ఉపాధి హామీ పీడీ కార్యాలయం నుంచి జారీ అయిన నియామక పత్రాలను ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎమ్మెల్యే గురువారం అందజేశారు. వీరిలో మండలంలోని సూడిగాం గ్రామ క్షేత్ర సహాయకులుగా సారథి లోకేశ్వరరావు, కృష్ణపల్లి గ్రామ పంచాయతీ క్షేత్ర సహాయకులుగా కండ్యాన సావిత్రిలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ మేరకు నియామక పత్రాలు అందుకున్న క్షేత్ర సహాయకులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పనులు గుర్తించడంతో పాటు వేతన దారులకు సకాలంలో పనులు కల్పించి ఆ పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఉద్యోగిని ఈ కూటమి ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. విధుల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మీ పై అధికారులను, తనను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నాయకుల ఆరోపణలు

ఏఎంసీ చైర్మన్ ముఖీ, టిడిపి ప్రధాన కార్యదర్శి యుగంధర్

విశాలాంధ్ర-పాచిపెంట: ప్రజలను తప్పుతో పట్టిస్తూ తమ ఉనికిని కాపాడుకునేందుకే వైయస్సార్ పార్టీ కొంత మంది నాయకులు కుట్టుమిషన్లపై అవినీతి జరిగిందఅన్న ఆరోపణలు చేస్తున్నారని, వాటిలో ఏమాత్రం వాస్తవం లేదని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జి యుగంధర్, ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు గురువారం మండలంలో మిర్తి వలస గ్రామంలో వారు విలేకరులతో మాట్లాదారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా కుట్టు మిషన్ల శిక్షణ, కార్యక్రమం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ అవినీతి జరిగింది లేనిపోని ఆరోపణలు సమంజసం కాదని అన్నారు .రాష్ట్రంలో కుట్టుమిషన్ లు పథకంపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేస్తుందని చెప్పారు. కుట్టు మిషన్ లుపంపిణీ చేయకుండా అవినీతి జరిగింది నీ పబ్లిసిటీ చేసుకోవడానికి తప్ప వాస్తవం లేదని వారు ఖండించారు. అవినీతి జరిగిందని వైసీపీ నాయకులు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని ఏఎంసి చైర్ పర్సన్ ముఖి సూర్యనారాయణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి యుగంధర్ టిడిపి సీనియర్ నాయకులు పి నరసింగరావు సవాల్ విసిరారు. విమర్శలు చేసే ముందు కాస్త ఆలోచించి ఆరోపణ చేయాలి తప్ప లేనిపోని ఆరోపణలు చేయుటం సమంజసం కాదనీ అన్నారు.

ద్విచక్ర వాహన ప్రమాదం... ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-చింతపల్లి: అదుపుతప్పిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ఇరువురు యువకులు గాయపడ్డారు. రౌరింతాడకు చెందిన బంటి, చింతపల్లి గ్రామానికి చెందిన రోహిత్ అనే యువకులు స్కూటీపై ప్రయాణిస్తుండగా స్థానిక గూనాలంక వద్ద వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఇరువురు యువకులు గాయపడ్డారు. ఆ వీధిలో ఉన్న వ్యక్తులు ప్రమాదాన్ని గుర్తించి క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించారు. స్థానిక వైద్యాధికారిని రుక్మిణి క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి ఇరువురికి తలలకు గాయం కావడంతో సిటీ స్కాన్ తీయించుకోవాలని మరింత మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు.

కారవాన్ టూరిజం ఏర్పాటుకు భూ సేకరణ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: ఏజెన్సీలో కారవాన్ టూరిజం ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం కొత్త పల్లి జలపాతం, ముంచంగిపుట్టు మండలం సుజన కోట, రంపచోడవరం, మారేడు మిల్లి దుంబ్రిగూడ మండలం అంజోడ, చింతపల్లి మండలం చెరువులవేనం పరిసరాల్లో కారవాన్ టూరిజం ఏర్పాటుకు ఒక్కొక్క చోట ఎకరం భూమి సేకరించాలన్నారు. గురువారం తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, పర్యాటక శాఖ, అటవీ శాఖ అధికారులతో పర్యాటక అభివృద్ధి లో భాగంగా గిరిజన ప్రాంతాలలో పర్యాటకులు హెూమ్ స్టే ఏర్పాట్లపై కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో హోమ్ స్టేలు ఏర్పాట్లుకు కార్య చరణ ప్రణాళికలు తయారుచేయాలని సూచించారు. హెూమ్ స్టేల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి వచ్చే సెప్టెంబరు నాటికి స్టే హెూమ్ లు వినియోగంలోకి తీసుకుని రావాలని చెప్పారు. అరకువ్యాలీ మండలం కొత్తవలస హెచ్ అండ్ టిసి, మాడగడ సన్ రైజ్ పాయింట్ వద్ద పర్యాటకులకు అరకు కాఫీ అనుభవం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ట్రైబల్ టూరిజం కౌన్సిల్ ఏర్పాటు, గిరిజన అభివృద్ధి ఫండ్ సమకూర్చడంపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం పిఓ కె. సింహచలం ఇతర అధికారులు పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య



విశాలాంధ్ర-బలిజిపేట: చేసిన అప్పులు తీర్చలేక బలవన్ మరణం కి పాల్పడిన సంఘటన బలిజిపేట మండలం గౌరీపురంలో గురువారం చోటు చేసుకుంది. రాజాం మండలం పెనుబాక గ్రామానికి చెందిన కర్రీ ఫణీంద్ర(27) బలిజిపేట మండలం గౌరీపురం సమీపంలో ఉన్న జీడి తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్దింపేట గ్రామంలో తమ బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో పెద్దంపేట గౌరీపురం గ్రామాల మధ్య ఉన్న జీడి తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్నట్టు సూసైడ్ నోట్ పెట్టినట్టు వై సింహాచలం తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

పీసా కమిటీ అవగాహన సదస్సును జయప్రదం చేయండి

వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడు చిట్టిబాబు



విశాలాంధ్ర-చింతపల్లి: పీసా కమిటీ అవగాహన సదస్సును జయప్రదం చేయాలని వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడు పనసల చిట్టిబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తారీఖున (శనివారం) స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించ తలపెట్టిన పీసా కమిటీ అవగాహన సదస్సుకు సమత చీఫ్ కోఆర్డినేటర్ సతీష్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఈ కార్యక్రమానికి చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన గిరిజన ప్రజలంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

మన్యంలో జోరు వాన - తడిసి ముద్దయిన మన్యం

- వర్షపు నీటితో పొంగిపొర్లిన మురుగు కాలువలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-చింతపల్లి: మన్య ప్రాంతంలో గురువారం వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం వరకు ఎండతో మండిన మన్య ప్రాంతం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం కావడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన కుంభవృష్టి వర్షంతో మన్యప్రాంతం తడిసిముద్దయింది. దీంతో మురుగు కాలువలు అన్ని వర్షపు నీటితో పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. వేసవికాలంలో కురుస్తున్న ఈ అకాల వర్షాల కారణంగా మన్య ప్రాంతంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేసవి కాలం మధ్యాహ్నం నుంచి వర్షా కాలం అనే రీతిగాను, కుంభవృష్టిగా కురుస్తున్న ఇటువంటి వర్షాల కారణంగా మన్య ప్రాంతం వేసవికాలం లోనూ శీతల వాతావరణాన్ని సంతరించుకుంటుంది. దీంతో ప్రతిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేసవి తాపానికి గురైన మన్యప్రాంతవాసులు మధ్యాహ్నం నుంచి కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన శీతల వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఉపశమనాన్ని

రోడ్డు ప్రమాదంలో ఇరువుకి గాయాలు



విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు కొండరెడ్డి గిరిజనులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని తుమ్మిలేరు పంచాయతీ పరిధిలోని గొందూరూ గ్రామానికి చెందిన పొగల హరికృష్ణా రెడ్డి, కేచ్చేల కిరణ్ అనే ఇరువురు కొండ రెడ్డి గిరిజనులు మండల కేంద్రానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళుతుండగా, అటవీ ప్రాంతంలో ఒక చప్టా వద్ద ఎదురుగా టాటా మ్యాజిక్ వాహనం ఢీ కొనటంతో టూ వీలర్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు కావటంతో, అటుగా వస్తున్న మరో వాహనం పై ఇరువురునీ స్థానికులు రేఖపల్లి పిహెచ్సికి తరలించారు. ఈ ప్రమాదంలో పొగల హరికృష్ణా రెడ్డి తలకు, ముక్కుకు, పై పెదవికి తీవ్ర గాయాలయ్యాయి, కేచ్చేల కిరణ్ కు స్వల్ప గాయాలు అయ్యాయి, దీంతో వైద్యులు ఇరువురికి ప్రథమ చికిత్స నిర్వహించి, తీవ్రగాయాలు అయిన పొగల హరికృష్ణా రెడ్డి నీ మెరుగైన వైద్యం నిమిత్తం కూనవరం మండలం కోతులగుట్ట ఆసుపత్రికి తరలించారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు నృత్య పోటీలు



విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యా ర్థులకు నృత్యం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథా లయ అధికారిని సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజంలో ఉండాలని ఆమె చెప్పారు. ప్రధానంగా విద్యార్థులకు తల్లితండ్రులు ప్రోత్సహించి గ్రంథాలయాల్లో పంపేందుకు శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. నిర్వహించిన నృత్యం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌పీవోతో అనేక లాభాలు



విశాలాంధ్ర-జి.మాడుగుల: స్థానిక మత్స్యదేవ ఎఫ్‌పీవోతో రైతులు అనేక లాభాలు అర్జించవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమేశ్, భారతీయ చిరుధాన్యాల సంస్థ ఐఐఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాస్ బాబు తెలిపారు. గురువారం జరిగిన ఎఫ్‌పీవో రెండవ వార్షిక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. పెదలోచలిలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి పలువురు అధికారులు పాల్గొని ఎఫ్‌పీవో రైతులకు సూచనలు చేశారు. ఎఫ్‌పీవో సంఘం సీఈవో ఐ. హనుమంతరావు మాట్లాడుతూ, ఆర్గానిక్ పద్ధతులతో పసుపు, అల్లం, పిప్పళ్లు, అధనంగా పంట సాగు దిగుబడి సాధించవచ్చునని రానున్న రోజుల్లో మరింత విస్తారంగా సాగు దిగుబడులు పెంచే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. సీఎస్ఎం సంస్థ అభిషేక్ జాని మాట్లాడుతూ.. ఎఫ్‌పీవో రైతులకు ఫెయిర్ ట్రేడ్ సర్టిఫికేట్ చేయాడం ద్వారా కాఫీ, మిరియాలు, ఇతర రైతులు పండించే పంటలకు మార్కెట్లో మంచి ధరలకు అమ్మకాలు సాగించునని సూచించారు. అనంతరం రైతులకు ఉచితంగా డ్రమ్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌విడీఎస్ సెక్రటరీ జోగినాయుడు, మహిమ, సంఘం చైర్మన్ కొండబాబు, మచ్చంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలికలకు సమ్మర్ కోచింగ్ పై సమీక్ష

విశాలాంధ్ర-అనంతగిరి: మండలంలో బాలబాలికలకు సమ్మర్ కోచింగ్ నిర్వహించడంపై సచివాలయ వెల్ఫేర్ మరియు మహిళా పోలీస్ తో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశామని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నాడు నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఐదవ తరగతి ఉత్తీర్ణులై ఆరో తరగతికి వెళ్లే బాలబాలికలకు ఈ కోచింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సమ్మర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధన కొరకు పదోతరగతి పాస్ అయినవారు వాలంటీర్లుగా నియమించేం దుకు ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ శిబిరాలకు అనువైన స్థలాలను గుర్తించాలని తెలిపారు. విద్యార్థుల సమాచారం డోర్ టు డోర్ ద్వారా సేకరించాలని తెలిపారు. కోచింగ్ ప్రారంభం బాగానే ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు నిర్వహించాలని తెలిపారు. వాలంటీర్లుగా ఎందుకైనటువంటి వాళ్లనే శిక్షణ తరగతుల కొరకు ఉన్నతాధి కారులకు నివేదించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి వెంకటరమణ, మండల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఉరుములు మెరుపుల వర్ష బీభత్సం



విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని గురువారం ఉరుములు మెరుపుల వర్షం బీభత్సంగా సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసింది. దీంతో వేసవి తాపానికి ఉక్కిరి బిక్కిరి అయిన మండల కేంద్ర వాసులు కాస్త ఉపశమనం పొందారు. బీభత్సంగా ఉరుములు మెరుపులతో గంటపాటు ఏకధాటిగా వర్షం కురవడంతో మండల కేంద్రం పరిధిలోగల పలు గ్రామాల రహదారులు జలమయం అయ్యాయి. ఉరుములు, మెరుపులు, పిడుగుల ధ్వనులకు మండల కేంద్ర వాసులు భయభ్రాంతులకు గురవక తప్పలేదు.

ఏజెన్సీలోవున్న గిరిజనులకే ఉద్యోగాలు ఇవ్వాలి...



విశాలాంధ్ర-హుకుంపేట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కూడ రాజు అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో జీవో3 కు బదులుగా ప్రత్యామ్నాయంగా మరొక జీవో తెచ్చి 100శాతం ఏజెన్సీలో గిరిజనులకే ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ. గత వైసీపీ జగన్ ప్రభుత్వం జీవో నంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టేస్తే, పునరుద్ధరణ కు కృషి చేయలేదని, ఫలితంగా మెగా డీఎస్సి లో 881 టీచర్ పోస్టుల కు గానూ, కేవలం 30 ఎస్టీ లకు కేటాయించారన్నారు.ఎన్నికల్లో సీఎం చంద్రబాబు నాయుడు అరకు లో ఇచ్చిన హామీ మేరకు,జీవో పున రుద్ధరణ చేయాలి,లేదా ఇంకో జీవో తేవలన్నారు.తడిగిరి సర్పంచ్ రంజీత్ కుమార్ మాట్లాడుతూ. తక్షణమే తీర్మానాన్ని కలెక్టర్ గారి ద్వారా ,ప్రభుత్వానికి పంపించి ఏజెన్సీ లో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణ రాజు మాట్లాడుతూ. పీవీటీజీ గ్రామాలకు పీ ఎం జన్ మాన్ లో పథకం కింద తారు రోడ్లు, బాకూరు రోడ్డు మలుపులు విస్త రణ,కొత్త ఇల్లు బిల్లులు చెల్లించా లని,విద్యుత్ స్తంభాలు ఏర్పటు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా పచ్చి రొట్ట విత్తనాలు ,వరి విత్తనాలు సరఫరా చేయాలని అధికారులను ఆయన కోరారు. కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పటు, కొత్త చెక్ డ్యాంలు,గ్రాంట్ చేయాల నీ, ఉపాధిహామీ పథకం పనుల్లో టెంట్లు, మజ్జిగ, మంచినీళ్ళు ఏర్పాటు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఏ ఓ సన్యాసి రావు,సీనియర్ అసి స్టెంట్ ఉమ మహేశ్వరి, పంచాయతీరాజ్ ఏఈఎస్ సంజీవరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మావోయిస్టుల మృతదేహాలు తరలింపు



విశాలాంధ్ర-వై.రామవరం: అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా వై.రామవరం అటవీప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు గురువారం రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ ఘటన లో మావోయిస్టు కీలక నేతలు స్పెషల్ జోనల్ కమాండర్ జగన్, డీసీఎం రమేష్ మృతి చెందిన విషయం విదితమే. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. రంపచోడవరం డీఎస్పీ కూడా ఎన్ కౌంటర్ వివరాలను సమీక్షించారు. శేషరాయి అటవీ ప్రాంతంలోని దుమ్మకొండ వద్ద గ్రేహౌండ్స్ పోలీసులు మావోయిస్టుల ఈ ఎదురు కాల్పులు జరిగాయి. గత కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న ఏవోబి జోన్ లో ఉన్న వై.రామవరం మండలం ఈ సంఘటన తో ఒక్కసారిగా ఉలిక్కి పడింది.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం :
మారేడుమిల్లి
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

విశాలాంధ్ర
పేజి 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శుక్రవారం 9, మే 2025

గర్భిణీల వసతిగృహాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల వైటిసి భవనంలో ఉన్న గర్భిణీల వసతిగృహాన్ని గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సందర్శించారు. అక్కడ ఉన్న గర్భిణీలతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు నడవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేసుకోవాలని సూచించారు. వారి వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేక పెదవలస ప్రజల అవస్థలు

విశాలాంధ్ర-జికే వీధి: జీకే వీధి మండలం పెదవలస పంచాయతీ పెదవలస మెయిన్ సెంటర్లో గత మూడు సంవత్సరాల నుంచి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో లేనందున జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నమని పేద వలస గ్రామస్తులు తెలిపారు. పెదవలస పరిధి గ్రామాలలో ఉన్న చదువు కుంటున్న విద్యార్థులకు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ నెట్టు పనిచేయక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. పెదవలస చుట్టుపక్క గ్రామాల్లో జియో టవర్ ఉన్నాయినీ పెదవలసలో బిఎస్ఎన్ఎల్ టవర్ వేసి మూడు సంవత్సరాలు కావస్తున్న సిగ్నల్ సేవలు అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో చదువుకున్న విద్యార్థులు చాలా ఇబ్బంది గురవుతున్నారు. ఏమైనా గవర్నమెంట్ సంబంధించిన సేవలను వినియోగించుకోవడానికి ఓటిపి లు నిమిత్తం హాస్పటల్ సేవలు 104 అంబులెన్స్ కాల్ చేయటానికి కూడ చాలా ఇబ్బందికరంగా మరిందన్నారు. ఎన్నిసార్లు పత్రిక కథనాలను బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించిన దాఖలు లేవుని గ్రామస్తులు పేర్కొన్నారు. పత్రిక లో ఎన్ని ప్రకటనలు ప్రచురణ చేసిన నిమ్మకు నీరెత్తినట్లు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఉంటున్నారని పెదవలస గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేయాలని కూటమి నాయకులుకు గ్రామస్తులు కోరారు.

గర్భిణీలు విధిగా టిఫా స్కానింగ్ లు చేయించుకోవాలి

పౌష్టికాహారం, విశ్రాంతి తీసుకుని ఒత్తిడిని జయించాలి

ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ వాసవి

విశాలాంధ్ర చింతపల్లి : గర్భిణీలు విధిగా టిఫా (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనామలిస్) స్కానింగ్ లు చేయించుకోవాలని స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ప్రసూతి వైద్య నిపుణురాలు (గైనకాలజిస్ట్) డాక్టర్ వాసవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ మహిళలు, గర్భవతులు, బాలింతలు వివిధ ఆరోగ్య సమస్య లపై ఆసుపత్రికి రావడం జరుగుతుందన్నారు. తాను బాధ్యతలు తీసుకున్న ఈ రెండు మూడు రోజులలోనే అనేక సమస్యలతో ఉన్న గర్భిణీలు బాలింతలను గుర్తించడం జరిగిందన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి గర్భిణీలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందని గ్రహించడం జరిగిందన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా ఆసుపత్రులకు వస్తున్నప్పటికీ చాలా మంది గర్భవతులు స్కానింగ్ చేయించు కోవడంలో ఆసక్తి కనబరచడం లేదని గుర్తించినట్లు ఆమె తెలిపారు. గర్భవతులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇందులో భాగంగా గర్భవతులు 18 నుంచి 22 వారాల సమయంలో టిఫా స్కానింగ్ చేయించుకోవలసిన అవసరం ఉందన్నారు. దీని వలన గర్భంలో అభివృద్ధి చెందుతున్న పిండం స్థితి తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. స్కానింగ్ లు చేయించుకోవడం వలన గర్భస్థ పిండం స్థితిగతులను ముందస్తుగా గుర్తించి రాబోవు ప్రమాదాలను నివారించుకొనే అవకాశం లేకపోలేదన్నారు. గర్భస్థ కాలంలో విధిగా మూడుసార్లు స్కానింగ్ లు తీసుకునేటట్లు గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీల కు కుటుంబ సభ్యుల సహకారం కూడా అవసరమని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం వ్యక్తంచేశారు. గర్భస్థ సమయంలో గర్భిణీలు ఒత్తిడికి గురికాకుండా తగినంత విశ్రాంతి తీసుకోవడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప కేంద్రాల ద్వారా వైద్య సిబ్బంది అందిస్తున్న ఆరోగ్య సేవలతో పాటు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ క్రమంలో గర్భిణీ అని తెలిసిన వెంటనే సమీప ఆరోగ్య ఉప కేంద్రాలలో గర్భిణీలు తమ పేర్లు నమోదు చేయించుకొని, ఎంసిపి కార్డు పొందాలన్నారు. అదే క్రమంలో ముందు జరిగిన ప్రసవాల వివరాలు ఎంసిపి కార్డులో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రతినెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలతో పాటు, పౌష్టికాహారం తీసుకొంటూ, తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. గర్భవతులు గర్భస్థ కాలంలో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ వాసవి సూచించారు.

తారు రోడ్డు వేసి రహదారి మార్గం కల్పించాలి

విశాలాంధ్ర-విఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని పెద్దమట్టపల్లి జంక్షన్ నుండి బూరుగువాడ గ్రామంవరకు ఉన్న రహదారి కి వెట్ మిక్స్ వేసి వదిలేసి సుమారు మూడు సంవత్సరాలు అయినా తారు రోడ్డు వేయకుండా వదిలేయడం జరిగిందని, ఈ రోడ్డును తక్షణమే తారు రోడ్డుగా నిర్మాణం చేసి బూరుగువాడతో సహా మరో అయిదు, ఆరుగ్రామాల ప్రజలకు రహదారి మార్గం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ కోరారు. గురువారం పులి.సంతోష్ కుమార్,స్థానిక సర్పంచ్ వెట్టి. లక్ష్మి, ఎంపీటీసీ పూనెం.ప్రదీప్ కుమార్ లు ఆ గ్రామాలును సందర్శించగ అట్టి సందర్భంలో గ్రామస్తులు రహదారి మార్గం బాగాలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని హాస్పిటల్ కి రోగాల బారిన పడిన వారిని తీసుకువెళ్లాలన్నా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారి ముందు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గిరిజన గ్రామానికి సగం రోడ్డు వేసి మానేసి మూడు సంవత్స రాలైనా తారు రోడ్డు వేయకుండా వదిలి వేయడం అనేది అధికారుల నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఆగిపోయిన ఈ రోడ్డును తక్షణమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి కమ్మ చిచ్చు సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలపై బీకేఎంయూ ఆందోళనలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు నడుపుతామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొత్స మోహనరావు గరుగుబిల్లి సూరయ్య తెలిపారు.ప్రధానంగా సమావేశం ఉపాధి కూలీల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మండల స్థాయిని ఒక యూనిట్ గా తీసుకొని నేరుగా సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విధంగా జిల్లాలో ఉన్న బికేఎంయు కార్యకర్తలు కృషిచేయాలని సమావేశంలో తీర్మానిం చడం అయినదని తెలిపారు, ఈ నెల 8 9 10 తేదీల్లో మన నాయకులకు అందుబాటులో ఉన్న చెరువుల్లో చేస్తున్న ఉపాధి కూలీలు వద్దకు వెళ్లి సమస్యలపై చర్చించాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే పాత సంవత్సరం ఉపాధి బకాయిలు కోట్ల రూపాయలో ఉన్నాయని అన్నారు.ఓ ప్రక్క ఉపాధి బిల్లులు అందక కూలీలు ఇబ్బంది పడుతుంటే రెండో ప్రక్క ఐడిఎఫ్సి బ్యాంకుల్లో ప్రూఫ్ లేకపోవడంతో బిల్లులందటం లేదు, ఇవి అవ్వాలంటే విశాఖపట్నం, విజయవాడ వెళ్లాలంటే ఉపాధి కూలీలకు తడిపి మోపుడు అవుతుందని అన్నారు, అందుకుగాను ఐడిఎఫ్సి బ్యాంకులు జిల్లా కేంద్రంలో ఒకటి ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు సక్రంగా బిల్లు అందేటట్లు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు, ఉపాధి హామీ లో నెలకొన్న బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతి ఉపాధి శ్రామికునికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఉపాధి భృతి ఇవ్వాలని, ఉపాధి హామీ కి రాష్ట్ర ప్రభుత్వం వాటా కేటాయించాలని, మెటీరియల్ కంపోనెంట్ 50% నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలీ 700 రూపాయలు ఇవ్వాలని,పనులు కల్పించి వలసలు ఆపాలని, సకాలంలో వేతనాలు ఇవ్వాలని, ఉపాధి హామీ ని ఇతర రంగాలకు మళ్లించరాదని తదితర డిమాండ్స్ పై ఈ నెల 9,10,11 తేదీల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను జిల్లా బృందాలు ఎక్కడికక్కడ ఉపాధి కూలీలతో సమావేశం జరిపి సమస్యలు తెలుసుకొని, పరిశీలించి, ఉపాధి శ్రామికులు చెప్పిన, మీ దృష్టికి వచ్చిన సమస్యలపై 12 వ తేదీన జిల్లా కలెక్టర్లకు మెమోరాండాలు సమర్పించాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు.

ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని ఎల్ఎన్ పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండో రోజైనా గురువారం పట్టణానికి చెందిన శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠం వ్యవస్థాపకులు మురుపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కలశారాధన, విఘ్నేశ్వర పూజ, తదితరులు నిర్వహించారు. వేదమంత్రో చ్చారణ మధ్య భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆలయ అభివృద్ధికి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రతిష్టలో భాగంగా శుక్రవారం మహా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి శ్రీనివాసు విరాళం

విశాలాంధ్ర -వి.ఆర్.పురం: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు బుధవారం పలువురికి ఆర్థిక సహాయం, ఆలయాలకు విరాళాలు అందజేసారు. దీనిలో భాగంగాఅల్లూరి సీతారామ రాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకారం అందించాలని, కమిటీ సభ్యులు తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి కంబాల శ్రీనివాసరావు ని కోరారు. స్పందించిన ఆయన రూ.10వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిరోధమే కిశోర వికాసం లక్ష్యం

ఐసిడిఎస్ ఏసిడిపిఓ రామలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి: బాల్య వివా హాలు జరగకుండా కిశోర బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కలిగించడమే లక్ష్యంగా కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని ఐసిడిఎస్ ఏసిడిపిఓ రామలక్ష్మి అన్నారు. మండలంలోని మల్లవరం, కృష్ణాపురం గ్రామాలలో ఐసిడిఎస్ సూపర్వై జర్లు గౌరీ, విజయ కుమారి, గౌహరున్నీషాల ఆధ్వర్యంలో గురువారం కిషోర్ వికాసం వేసవిసెలవుల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించిమాట్లాడుతూ కిషోర్ బాలికలు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కిశోర బాలికలు తోటి బాలికలతో కలసి బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై చర్చించుకోవాలన్నారు. అవగాహన ద్వారానే బాల్యవివాహాలను నియంత్రించవచ్చున్నారు. గ్రామస్థాయిలో ఉన్న అంగ న్వాడీలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంరక్షణ అధికారినిలు తమ వంతు కృషిచే యాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై అంగన్వాడీలు, కిషోర్ బాలికలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-ఎటపాక: యటపాక మండలం చోడవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం గురువారం వైభవోపేతంగా జరిపారు. కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అర్చక,పురోహితులు సౌమిత్రి నారాయణా చార్యుల నేతృత్వంలో శిష్య బృందం చే స్వామి,అమ్మవార్ల కళ్యాణం అత్యంత వైభవంగా జరగ్గా భక్తులు తిలకించి తరించారు. ఉమ్మడి భద్రాచలం డివిజన్,బూర్గంపాడు,కుక్కునూరు, వేలేరుపాడు మండలాలతో పాటు,సరిహద్దు ఛత్తీస్ ఘడ్,ఒడిస్సా ప్రాంత భక్తులూ ఈ కళ్యాణోత్సవానికి హాజరై దేవేరులను దర్శించుకున్నారు. కళ్యాణోత్సవం అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ గావించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే సాయం వేళ కళ్యాణ మూర్తులచే గ్రామోత్సవం నిర్వహించారు. సోమవారం సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రతాలు జరగనుండగా మరుసటి రోజు చక్రతీర్థం ఉత్సవం జరగనుంది.కాగా కళ్యాణ ఉత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గని రీతిలో ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసారు.

ఘనంగా విగ్రహా ప్రతిష్ట

విశాలాంధ్ర -జి.మాడుగుల: ప్రజలు భక్తిశ్రద్ధలతో మెలగా లని స్థానిక వేధపండితుడు శర్మ తెలిపారు. సింగర్భ పంచాయితి గొడ్డుబూసులు గ్రామంలో టీటీడీ నినిధులతో నిర్మించిన ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని గురువారం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రామకృష్ణ దంపతులు, ఎండోమెంట్ ఏఈ అప్పారావు, విశ్వహిందు పరిషత్ ప్రచార జిల్లా కార్యదర్శి రీమలి అప్పలరాజు, వెంకటరమణ, మత్స్యరాజు, పొట్టిబాబు, సతీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: సమాజంలో దివ్యాంగులను కాపాడాలని బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వశిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో 80 దివ్యాంగు చిన్నారులకు ఉపకరణాలు, బ్రెయిలీ లిపి కిట్లు, ట్రైసైకిళ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాలలో భవితా సెంటర్లపై వికలాంగ పిల్లలు ఉన్న తలిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తలిదండ్రులు భవిత సెంటర్లను సందర్శించి అక్కడ వికలాంగ చిన్నారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. పిల్లవాడు రోజు వారీ పనులు ఎలా చేయాలో నేర్పించాలన్నారు. రాయడం, చదవడం కమ్యూనికేషన్ నైపుణ్యాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా చిన్నారులకు బేస్ లైన్ పరీక్షలు నిర్వ హించాలని సూచిం చారు. దివ్యాంగులకు పంపిణీ చేసిన కిట్లను సక్రమంగా వినియోగిం చాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశా ఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, సర్వ శిక్ష ఎపిసి వి ఎ డా. స్వామి నాయుడు, ఐ ఇ కో ఆర్డినేటర్ కె. భాస్కరరావు, పలువురు ఎడ్యుకేషన్ రీసోర్సు పర్సన్ లు పాల్గొన్నారు.

చింతపల్లి క్యాంపు శివారుల్లో రూ. లక్షా 2 వేల ఉపాది హామీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సీలేరు: జీకేవీధి మండలం సీలేరు పంచాయతీ పరిదిలోని చింతపల్లి క్యాంప్ గాను శివార్లో గురువారం ఉపాది హామీ పనుల్లో బాగంగా రూ. 22వేల వ్యయంతో చెరువు తప్ప పనులను ప్రారంబించారు. స్థానిక సర్పంచ్ పి. దుర్గో, ఎంపీటీసీ పి.సాంబమూర్తి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న గ్రామీణ పాధి హామీ పనులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని వారు గిరిజనులను కోరారు.

వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రకృతి సేద్యం

విశాలాంధ్ర-పాచిపెంట : రైతు సాధికారిక సంస్థ ప్రకృతి సేద్య ఉద్యోగులు మరియు వ్యవసాయ శాఖ సమన్వయంతో ముందుకి సాగినప్పుడే ప్రకృతి వ్యవసాయం విజయవంతంగా నడుస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ కాబోయే చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు పాంచాలి సర్పంచ్ యుగంధర్ తో కలిసి పిఎండిఎస్ నవధాన్య కిట్ల తయారీని పరిశీలించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు నవధాన్య కిట్ల తయారీని వివరిస్తూ వ్యవసాయ శాఖ ద్వారా మూడు రకాల 10 కిలోల విత్తనాలను ప్రకృతి సేద్య బృందం ద్వారా పదకొండు రకాల రెండు కిలోల విత్తనాలను కిట్లుగా తయారుచేసి ఒక ఎకరానికి 12 కిలోల నవధాన్య విత్తనాలను చల్లుకునే విధంగా రైతులకు అందించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ద్వారా ఇచ్చే కిట్లలో నాలుగు కిలోల జీలుగ నాలుగు కిలోల కట్టే జనుము రెండు కిలోల పిల్లి పెసర రాయితీపై అందిస్తున్నామని ఎన్ని ఎక్కువ రకాల విత్తనాలను చల్లితే అంత ఎక్కువగా భూసారం పెరుగుతుందని భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని కాబట్టి రెండు కిలోల 11 రకాల విత్తనాలను కలిపి మొత్తం 14 రకాల 12 కిలోల విత్తనాలను ఒక ఎకరానికి రైతుకు అందజేయడం జరుగుతుందని తెలిపారు .భూమి పైనున్న మొక్కలను పశుగ్రాసంగా వాడుకోవచ్చని వేసవిలో పశుగ్రాసం కొరత తీరుతుందని అలాగే కొన్ని రకాల ఆకుకూరలు కాయగూరలు చల్లటం వలన ఇంటికి సరిపడా కూరగాయలు తీసుకోవచ్చని నేల లోపల ఉన్న వేరు వ్యవస్థలు వివిధ రకాల సూక్ష్మజీవులకు నిలయంగా మారి అనేక రకాల పోషకాలను మొక్కకు అందిస్తుందని తెలిపారు ఈ సందర్భంగా పాంచాలి సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూ పిఎండిఎస్ నవధాన్యను అన్ని గ్రామాలకు విస్తరింప చేయాలని దీని యొక్క ఉపయోగాలను తెలుసుకోవాల్సిన అవసరం రైతులకు ఎంతైనా ఉందని ప్రకృతి సేద్య విస్తరణకు మా వంతు కృషి తప్పకుండా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ఎం టీ యశోదమ్మ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం నియోజకవర్గం లో తొలి అన్నా క్యాంటీన్ ని డివిజన్ కేంద్రం రంపచోడవరం లో ఏర్పాటు అవుతుంది. ఈ రోజు యూనియన్ బ్యాంక్ ఆవరణలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి , ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం కూటమి పార్టీల శ్రేణులతో కలిసి అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రంపచోడవరం లో శంకుస్థాపన చేసిన స్థానంలోనే మళ్లీ అన్న క్యాంటీన్ ని ఏర్పాటు చేయుటకు మన కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి రోజుల్లోనే 11 మండలాలతో కూడిన రంపచోడవరం అతిపెద్ద నియోజకవర్గమని, పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పేద ప్రజలకు పట్టెడు అన్నం అందించాలని లక్ష్యంతో అన్నా క్యాంటీన్ లను ప్రారంభించాలని ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ గతంలో విన్నవించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేరు మీద ఐదు రూపాయలకే అన్నం పెట్టే ఈ పథకం ఎంతో గొప్పదని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ సింహాచలం మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ మన రంపచోడవరం కి రావడం తో ఎంతోమందిలా ఆనందంగా ఫీలయ్యే వారిలో నేను ఒకరినని అన్నారు. ముస్ముందు కూడా మన నియోజకవర్గానికి మరికొన్ని అన్న క్యాంటీన్లు ప్రారంభించుటకు ఎమ్మెల్యే గారు చొరవ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత మాట్లాడుతూ రంపచోడవరం లో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేద ప్రజలందరికీ కూడా ఈ అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ చర్పంచ్ వై నిరంజనీదేవి, చక్రవర్తి, మైనారిటీ నాయకులు సుబాని, ఇబ్రహీం, చోటు, పండా చెల్లన్న దొర, కారం సింహాచలం, మల్లిన రామకృష్ణ, కుంభం కొండబాబు, సిద్దా వెంకన్న, గల్లా సత్తిబాబు, గణపతి, సాదల సత్యవతి, పెద్ద కాపు, చక్రపాణి, అచ్చియమ్మ, సూర్య నారాయణ రాజు,రమణ, బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు రౌతు వీరబాబు, కారు లక్ష్మి, రంపచోడవరం మండలం జనసేన పార్టీ కన్వీనర్ కుర్ల రాజశేఖరరెడ్డి, అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, అప్పారావు, కె అబ్బులు, వలాల అబ్బులు, వీరబాబు, రంపచోడవరం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు

శ్రీఎర్రకంచమ్మ గ్రామదేవత నూతనఉత్సవ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలోని జగన్నాధపురం గ్రామ ఇలవేల్పు శ్రీఎర్రకంచమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీని అధికారంగా ఎన్నుకున్నారు. ఈకమిటీలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రతో పాటు రణభేరి చిన్నం నాయుడు, గేదెల సర్వేశ్వరరావు, వావిలపల్లి సూర్యనారాయణ, రాగోలు గంగరాజు, గేదెల రామారావు, వలిరెడ్డి జగదీష్ లను ఎంపిక చేశారు.ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ పార్వతీపురంలో జరగబోయే శ్రీఎర్రకంచమ్మ, శ్రీఇప్పల పోలమ్మ అమ్మవార్ల పండగలను విజయవంతం చేయడానికి యువత నడుం బిగించాలన్నారు. ముఖ్యంగా జగన్నాధపురం యువత శ్రీఎర్రకంచమ్మ అమ్మవారి ఉత్సవాన్ని ఎన్నడూ జరగని విధంగా జరిపించాలని సూచించారు. ఎటువంటి గొడవలకు తావు లేకుండా కమిటీ సభ్యులంతా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

ద్విచక్ర వాహనాలు డీ : పలువురికి గాయాలు

విశాలాంధ్ర-కురుపాం: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఐదుగురు గాయపడిన సంఘటన గురువారం మధ్యాహ్నం కురుపాం మండలంలోని చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం గుమ్మ లక్ష్మీపురం మండలం రాయఘడ జమ్ము గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంతో కురుపాం వస్తుండగా మరో ద్విచక్ర వాహనంలో దొరకెక్కువ గ్రామానికి చెందిన తండ్రి, కూతురు కురుపాం నుంచి గుమ్మలక్ష్మీపురం వెళ్తుండగా ఇరువురు వాహనాలు ఎదురెదురుగా వచ్చి పెల్లివలస కూడలి సమీపంలో బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. వెంటనే వీరిని స్థానికులు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రాథమికచికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా జరుగుతున్న ముడుపుల పూజలు

విశాలాంధ్ర -సీతానగరం: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామిఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముడుపుల పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు వీనపాటి శ్రీనివాసా చార్యులు, వీనపాటి రామానుజాచార్యులఆధ్వర్యంలో ఈ పూజలను నిర్వహిం చారు. భక్తులు తెచ్చిన వివిధరకాల పూలదండలు,పూలు, కొబ్బరికాయలు అరటివల్లు, కుంకుమ, పసుపుతో స్వామివారి ప్రధానగుడి కళకళలాడింది.వేసవి ఎండలను సైతం భక్తులు లెక్కచేయక వేలాదిమంది తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిటకిటలాడింది. భక్తులు వచ్చే ప్రైవేటు వాహనాల్లో సీతానగరం కిటకిట లాడుతూ కనిపిస్తుంది. నిర్మలమైన మనస్సుతో భక్తులు 27సార్లు ముడుపులు పట్టుకొని ఓంశ్రీలక్ష్మీనరసింహస్వామి అంటూ ప్రదక్షిణలను చేస్తూ స్వామివారికి పూజలు చేస్తున్నారు.పూజలు పూర్తయ్యాక తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళు తున్నారు. భక్తులకు మంచినీటి సౌకర్యంతోపాటు మిట్ట మధ్యాహ్నంలో మజ్జిగను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈపూజలలో ఆలయధర్మకర్త చెలికాని వెంకటగోపాలకృష్ణ-భారతిదంపతులు, జిల్లాలోని పలువురు అధికారులు, వ్యాపారవేత్తలు, ప్రజా ప్రతినిధులు నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించడం గమనార్హం. ఆలయ ప్రధానఅర్చకులతో పాటు ,పవన్ ఆచార్యులు, మురారి, మనోజ్ ఆచార్యులు ,కృష్ణమోహన్ ఆచార్యులు, విహారి, శ్రీకరాచార్యులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసారు.